తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org


ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం
06 నవంబర్ 2026

Follow :



నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల వ్యవహారశైలి అనేక అనుమానాలకు తావిస్తోంది. కారుణ్య నియామకం కోసం రిటైర్డ్ అయిన వ్యక్తిని బతికుండగానే మృతి చెందినట్లు రికార్డులు సృష్టించిన వ్యవహారం బట్టబయలైంది. కారుణ్య నియామకం కోసం చేసిన అక్రమాలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ వ్యవహారంలో ఒక్కొక్క విషయం వెలుగులోకి వస్తోంది.



బతికున్నోడిని చంపేశారు.. ఉద్యోగం ఇప్పించారు!

కారుణ్యం ముసుగులో కాసుల దందా..!

డీఎంహెచ్ఓ కార్యాలయంలో అంతులేని అక్రమాలు

ఉద్యోగం కోసం ముందుగానే సంపింద్రు..

చామకూరి వెంకటేశ్వర్లును శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా 2023 మే 26న ప్రభుత్వం రెగ్యులర్ చేసింది. అనంతరం 2025 మే 31న ఆయన పదవీ విరమణ చేశారు. అయితే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అత్యుత్సాహంతో, కాసుల కక్కుర్తితో వెంకటేశ్వర్లు 2025 మే 28నే మృతి చెందినట్లు పేర్కొంటూ శాలిగౌరారం పీహెచ్‌సీ డాక్టర్ సూర్యశిల్ప చేతుల మీదుగా ఇన్‌సర్వీస్ సర్టిఫికెట్ పొందినట్లు తెలుస్తోంది. దీని ఆధారంగా కారుణ్య నియామకం కోసం దరఖాస్తు చేయించారు. కానీ ఆయన వాస్తవంగా 2025 అక్టోబర్ 17న సూర్యాపేటలో మృతిచెందినట్లు సమాచారం.

తప్పుచేసిన డాక్టర్ సస్పెన్షన్

ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో శాలిగౌరారం పీహెచ్‌సీ డాక్టర్ సూర్యశిల్పపై విచారణ జరిపినట్లు తెలుస్తోంది. పదవీ విరమణ చేసిన వ్యక్తికి ఇన్‌సర్వీస్ సర్టిఫికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ ఆమెను సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనుక డీఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది హస్తం కూడా పెద్దఎత్తున ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారికీ డీఎంహెచ్ఓ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

పోలీసుల విచారణ

నల్లగొండ వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వన్‌టౌన్ ఎస్ఐ వెంకటనారాయణ విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్‌తో పాటు సూపరింటెండెంట్ జితేందర్‌రెడ్డి, సీసీ రంజిత్‌ను విచారించారు. అయితే స్థానిక అధికారులతో విచారణ జరిపితేనే ఈ వ్యవహారం పూర్తిగా తేలదని, ఉన్నత స్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని పలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.


నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 5 (జనంసాక్షి)

కారుణ్య నియామకం పేర రూ.30 లక్షల బేరం?

- **రిజిస్టర్ల మార్పు.. ఆధారాలు మాయం?**
- **డాక్టర్ సూర్యశిల్ప సస్పెన్షన్..**
- **డీఎంహెచ్ఓ చెప్పింది అబద్ధమేనా..?**
- **65 ఉద్యోగాల భర్తీలోనూ బేరసారాలు**

ఆధారాలు మాయంచేసే పనిలో..

జరిగిన వ్యవహారం మరింత ముదరకముందే తప్పిదాలకు సంబంధించిన ఆధారాలను మాయం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా సదరు డీఎంహెచ్ఓ కార్యాలయ సూపరింటెండెంట్‌తో పాటు దామరచర్ల సీహెచ్ఓ 2026 అక్టోబర్ 30న అర్ధరాత్రి అటెండెన్స్ రిజిస్టర్‌ను మార్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా అక్టోబర్ 26న రాజు పీహెచ్‌సీలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధుల్లో చేరినట్లు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసినట్లు ఆరోపణలున్నాయి. అందుకే పాత రిజిస్టర్‌ను చించి, కొత్త రిజిస్టర్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తే అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ నుండి పొందిన అక్రమ మరణ ధ్రువీకరణ పత్రం

డీఎంహెచ్ఓ చెప్పింది అబద్ధమేనా..?

చామకూరి రాజుకు దామరచర్లలో ఉద్యోగం ఇవ్వలేదని, కారుణ్య నియామకం విషయం తమ దృష్టికి రావడంతో ఆ ఫైల్‌ను నిలిపివేశామని డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ జనంసాక్షికి తెలిపారు. అయితే జనంసాక్షి ప్రతినిధి మధుకు చామకూరి రాజు దామరచర్ల పీహెచ్‌సీ అటెండెన్స్ రిజిస్టర్‌లో అక్టోబర్ 26న సంతకం చేసిన రిజిస్టర్ పుస్తకం ఫొటో లభించింది. అలాగే పాత రిజిస్టర్‌ను చించి కొత్త రిజిస్టర్ ఏర్పాటు చేసిన వ్యవహారానికి సంబంధించిన ఫొటో కూడా లభించింది. మరి డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ చెప్పిన మాటలకు, రిజిస్టర్‌లో ఉన్న ఆధారాలకు పొంతన లేకపోవడంపై అనుమానాలు బలపడుతున్నాయి.

65 ఉద్యోగాల సంగతేంటి..?

నేషనల్ హెల్త్ స్కీమ్ కింద 65 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే మెరిట్ జాబితాలో ఉన్న కొందరికి ఉద్యోగాలు ఇప్పించేందుకు నల్లగొండ వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ అధికారులు ఒక్కో ఉద్యోగానికి రూ.5 లక్షల చొప్పున బేరసారాలు చేస్తున్నట్లు బలమైన ఆరోపణలు వస్తున్నాయి. ఉద్యోగాల భర్తీని త్వరగా పూర్తి చేయకుండా కాలయాపన చేయడం వెనుక ఆంతర్యమేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యువతకు న్యాయం జరుగుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దరఖాస్తుల ద్వారా డీఎంహెచ్ఓ కార్యాలయానికి రూ.8 లక్షలకు పైగా ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని ఏ అవసరాలకు వినియోగిస్తారనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

కారుణ్య నియామకానికి రూ.30 లక్షల బేరమా?

చామకూరి రాజు, ఆయన తల్లి వసంతకు ఉద్యోగం వస్తుందనే ఆశ చూపి డీఎంహెచ్ఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఈ వ్యవహారానికి తెరలేపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో శాలిగౌరారంలో 15 ఏళ్లకు పైగా పనిచేయడంతో అక్కడి ప్రాంతంలో ఉన్న పరిచయాలను ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాజుకు ఉద్యోగం వస్తుందనే



11 నెలలో చనిపోయిన చామకురి వెంకటేశ్వర్లు..

నమ్మకంతో రూ.30 లక్షల వరకు డబ్బులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ డబ్బుల ద్వారా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ద్వారా తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం జారీ అయ్యేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేసినందుకు రూ.9 లక్షల వరకు ముట్టజెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద వ్యవహారం జరుగుతున్నా జిల్లా పరిపాలనా యంత్రాంగం, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎలాంటి చర్యలకు పూనుకోకపోవడం వెనుక



డీఎంహెచ్ఓ రాహుల్‌ని విచారణ చేస్తున్న పోలీసు అధికారి

ఆంతర్యమేమిటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కమిషనర్ సెలవులో ఉండటం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో మారని తీరు

కారుణ్య నియామకంలో అవకతవకలతో పాటు గతంలో టీబీకి సంబంధించిన ఆరు పోస్టులను అమ్ముకున్నట్లు ఆరోపణలు రావడమే కాకుండా, ఈ విషయంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇన్ని ఆరోపణలు వస్తున్నా ఇన్‌చార్జి డీఎంహెచ్ఓతోనే పరిపాలన కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వెంటనే ఇన్‌చార్జిని తొలగించి పూర్తిస్థాయి పరిపాలనా అధికారులను నియమించాలని పలువురు కోరుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై వార్తలు రాస్తున్న జనంసాక్షి ప్రతినిధి ఫోన్ నంబర్‌ను డీఎంహెచ్ఓ బ్లాక్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. పలు అక్రమాలపై వివరణ కోరేందుకు ఫోన్ చేసినా స్పందించని పరిస్థితి నెలకొంది. జర్నలిస్టులకే ఈ విధంగా స్పందిస్తే సామాన్య ప్రజల సమస్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎలా స్పందిస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

శాంతిభద్రతల పరిరక్షణలో
అప్రమత్తంగా ఉండాలి
ఎస్పీ అక్షాన్ష్ యాదవ్
ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి

మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ



మోటకొండూరు/నవంబరు 5 (జనంసాక్షి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలు, వివిధ విభాగాల పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, స్టేషన్ నిర్వహణపై సమీక్షించి సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు సమర్థవంతంగా కృషి చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో మోటకొండూరు ఎస్‌హెచ్‌ఓ బి. కుమారస్వామి, ఏఎస్ఐ ప్రకాష్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎండిపోయిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం
శిథిలావస్థకు చేరిన భారీ చెట్టు



దేవరకొండ, నవంబర్ 05 (జనంసాక్షి):
దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు గాంధీ బజారు వీధిలో ఎండిపోయిన భారీ చెట్టు ప్రజలకు ప్రమాదకరంగా మారింది. చెట్టు కొమ్మలు పూర్తిగా ఎండిపోయి శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ కొమ్మ విరిగి పడుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రముఖ ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో ఈ ప్రాంతం నిత్యం ప్రజలు, వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. దీంతో ఎండిపోయిన చెట్టు కొమ్మలు విరిగిపడితే బాటసారులు, వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గాలులు వీచిన సమయంలో చెట్టు కొమ్మలు విరిగిపడే ప్రమాదం ఉందని, అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు ఎండిపోయిన చెట్టును తొలగించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఐక్య పోరాటాలతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం
సూర్యాపేట(జనంసాక్షి):
ఐక్య పోరాటాలతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం అవుతాయని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గుణశేఖర్, రఘు అన్నారు. గురువారం ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ సూర్యాపేట, కోదాడ నూతన కమిటీలను జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ లో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు.ఐసీఈయూ సూర్యాపేట బ్రాంచ్ అధ్యక్షులుగా ఎల్.మోహన్ సింగ్, ఉపాధ్యక్షులుగా ఎం.సంజీవయ్య, కార్యదర్శిగా డి.ప్రభాకర్, సంయుక్త కార్యదర్శులుగా బి.శంకర్, వి.శివకుమార్, కోశాధికారిగా ఎండీ చాంద్ పాషా, మహిళా విభాగం సబ్ కమిటీగా సభ్యులుగా ఎస్.సువర్ణ, డివిజన్ కౌన్సిల్ సభ్యులుగా కె.రామయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డి.బాలు, జి.భిక్షం, కె.సందీప్ కుమార్, కోదాడ ఐసిఈయు అధ్యక్షులుగా వి.విజయ్ శంకర్, ఉపాధ్యక్షులుగా కె.ఉపేందర్ రావు,కార్యదర్శిగా టి.సాయిహరి, సంయుక్త కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస్, ఎస్.రోస్లిన్, కోశాధికారిగా ఎల్లేష్, మహిళా విభాగం సభ్యులుగా సువర్ణరాణి, డివిజన్ కౌన్సిల్ సభ్యులుగా బి.కన్నయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సురేష్, శ్రీచరణ్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

తుల్జా భవానీ అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి
దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



పి.ఏ.పల్లి,నవంబర్ 05(జనంసాక్షి):
ప్రతి ఒక్కరూ తుల్జా భవానీ అమ్మవారి ఆశీస్సులు పొందుతూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.గురువారం పి.ఏ.పల్లి మండలంలోని పాలపాటితండాలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ తుల్జా భవానీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,ఆధ్యాత్మికత మనిషిలో మంచి ఆలోచనలు,సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.తుల్జా భవానీ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యెల్లూరి వల్లపు రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు రేటీనేని ముత్యపు రావు,సర్పంచులు రాయనబోయిన శ్రీను, కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి,ఆడెపు నగేష్, రమావత్ కిషన్ నాయక్,హన్మ నాయక్,మేగావత్ కిషన్,మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ, మునగాల అంజిరెడ్డి,మాద సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,వంగాల కృష్ణారెడ్డి,సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి,ఎర్ర యాదగిరి,కర్నాటి రవికుమార్,రమావత్ శ్రీను,బొల్లిగొర్ల కొండల్,పేర్ల రవి,ధర్మాపురం కోటేష్,మద్దిమడుగు నరేష్,వార్డు సభ్యులు నారాయణదాస్ వెంకన్న,అనిల్, మణిపాల్, స్థానికులు బొడ్య నాయక్,భగవాన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం
దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్
పి.ఏ.పల్లి,నవంబర్ 05(జనంసాక్షి)
గుడిపల్లి మండలంలోని గణపురం గ్రామ మాజీ సర్పంచ్ తోటకూరి పరమేష్ ? పావని దంపతుల కుమార్తెలు అఖిల,చైతన్య,లాస్య,కుమారుడు వేదాంత్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు అలంకరించి,వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.చిన్నారులు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,విద్యా,విజ్ఞాన రంగాల్లో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,స్థానిక నాయకులు,గ్రామ ప్రముఖులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బదిలీ
కోర్టు సిబ్బంది, న్యాయవాదుల ఆధ్వర్యంలో కేవీఎస్ హరీష్ బాబుకు ఘన సన్మానం



దేవరకొండ, నవంబర్ 05 (జనంసాక్షి):
దేవరకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న కేవీఎస్ హరీష్ బాబు నకిరేకల్‌కు సాధారణ బదిలి అయ్యారు. గతంలో దేవరకొండ కోర్టుకు అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా వచ్చిన ఆయన, ఇక్కడే పదోన్నతి పొంది ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం సాధారణ బదిలీలో భాగంగా నకిరేకల్‌కు వెళ్తున్నారు. సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవా అధికారి సంస్థ చైర్పర్సన్ కే అనిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ ఆధ్వర్యంలో గురువారం కోర్టు సిబ్బంది, న్యాయవాదులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సన్నాయిల ఉమామహేశ్వర్, కార్యదర్శి వనం జగదీశ్వర్, సీనియర్ న్యాయవాదులు, గాజుల ఆంజనేయులు, నెమ్మికంటి రమాశంకర్, నేమ్మికంటి గౌరీ శంకర్, ఇంద్రకంటి వరప్రసాద్,మొహమ్మద్ అంజద్, మొహమ్మద్ షౌకత్ అలీ ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లిలో అండర్‌పాస్‌కు బదులు జంక్షన్ ఏర్పాటు చేయాలి
మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం
భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5(జనంసాక్షి):
చేనేత పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లి పట్టణ పరిధిలో జాతీయ రహదారి 930(పి)పై అండర్‌పాస్‌కు బదులుగా జంక్షన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అధ్యక్షతన, కమిషనర్ డి.అంజన్ రెడ్డి సమక్షంలో గురువారం నిర్వహించిన సాధారణ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.గౌరెల్లి కొత్తగూడెం జంక్షన్ రహదారి నిర్మాణంలో భాగంగా పోచంపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో అండర్‌పాస్ నిర్మించేందుకు ప్రతిపాదించారు. స్థానికుల అభిప్రాయాల మేరకు జంక్షన్ నిర్మిం చాలని సంబంధిత శాఖలను కోరింది. దీంతో పాటు పట్టణంలో నీటి సరఫరా నిర్వహణ పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు శ్రీరాం మంజుల, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, చక్రపాణి, లింగస్వామి, రాపోలు కావ్య, దేవరాయ కుమార్, జినుకల లావణ్య, కోఆప్షన్ సభ్యులు ఎజాస్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడులో ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు
స్వయంగా పర్యవేక్షిస్తున్న సర్పంచ్ జాల యాదయ్య
గుర్రంపోడు,నవంబర్ 05(జనంసాక్షి):
మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యల నివారణే ధ్యేయంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అత్యంత వేగంగా, ముమ్మరంగా సాగుతున్నాయి. స్థానిక సర్పంచ్ జాల యాదయ్య పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షిస్తున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సౌకర్యార్థం చేపట్టిన ఈ మహత్కార్యానికి స్థానికులు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాల యాదయ్య విలేకరులతో మాట్లాడుతూ.. గుర్రంపోడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగానే ఈ విస్తరణ పనులు చేపట్టినట్లు వివరించారు. రాబోయే కాలంలో పెరగనున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని, శాశ్వత పరిష్కారం కోసం రోడ్డును వెడల్పు చేస్తున్నట్లు తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తయి, ప్రజలకు అందుబాటులోకి రావాలంటే గ్రామస్తుల మద్దతు ఎంతో అవసరమన్నారు. గ్రామ ప్రజలందరూ ఎలాంటి విభేదాలు లేకుండా, స్వచ్ఛందంగా రోడ్డు విస్తరణ పనులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చలమల్ల ఏడుకొండలు, జాల నరసింహ, షేక్ మహబూబ్, పోలేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు,

నోటీసులకే పరిమితమైన పంచాయతీ చర్యలు!

○చెట్ల నరికివేతపై అధికారుల గోప్యత వెనుక మర్మమేంటి?

○నష్టపరిహారం కోరకపోవడంపై అనుమానాలు..


○బహిరంగపరచాలని ప్రజాసంఘాల డిమాండ్..



మాడుగులపల్లి, నవంబర్ 05 (జనంసాక్షి):
మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఏపుగా పెరిగిన భారీ వృక్షాలను అక్రమంగా నరికివేసిన వ్యవహారంపై స్థానిక పంచాయతీ యంత్రాంగం స్పందించినప్పటికీ, వారి చర్యలు కేవలం కంటితుడుపుగా నోటీసులకే పరిమిత మవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఈ అక్రమ నరికివేతపై జనం సాక్షి లో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి స్పందించిన మాడుగులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం చెట్లు నరికించిన బాధ్యులకు నోటీసులు జారీ చేసినట్లు ప్రకటించారు అయితే, అందరి కళ్లముందే భారీ యంత్రాలతో చెట్లను నేలమట్టం చేసిన ఉదంతంలో బాధ్యులెవరు? వారికిచ్చిన నోటీసుల వివరాలేంటి? అనే విషయాలను అధికారులు గోప్యంగా ఉంచడంపై స్థానికులు మండిపడుతున్నారు.

వాల్టా చట్టం కింద నష్టపరిహారం ఏది?
తెలంగాణ వాల్టా చట్టం ప్రకారం అనుమతి లేకుండా చెట్లను నరికితే భారీగా జరిమానా విధించడంతో పాటు, నరికిన ప్రతి చెట్టుకు నష్టపరిహారం వసూలు చేయాలి అలాగే ఆ స్థానంలో ఐదు రెట్లు కొత్త మొక్కలు నాటించి పెంచేలా ఆదేశాలు ఇవ్వాలి కానీ, మాడుగులపల్లిలో మాత్రం బాధ్యుల నుంచి నష్టపరిహారం వసూలు చేశారా లేదా? పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయించారా? అనే విషయాలపై అధికారులు ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

ఒత్తిళ్లకు తలొగ్గే గోప్యత పాటిస్తున్నారా?
నరికివేత సమయంలో మాకు పెద్ద అధికారి చెప్పారు అని నరికిన వ్యక్తులు తెలిపిన విషయాన్ని కథనంలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఆ పెద్ద అధికారి ఒత్తిళ్ల వల్లే అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బహిరంగంగా జరిగిన ఈ పర్యావరణ విధ్వంసాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తే పర్యావరణ ప్రేమికులు, ప్రజాసంఘాలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. తక్షణమే నోటీసుల వివరాలను బహిరంగపరచి, నరికిన చెట్లకు తగిన నష్టపరిహారం వసూలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





ప్రభుత్వ పథకాల్లో రాజకీయ జోక్యం

బీఆర్ఎస్, బీజేపీ సర్పంచుల ఆరోపణ

ఆత్మకూర్ (ఎం) నవంబర్ (05) జనంసాక్షి
మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశాన్ని బీఆర్ఎస్, బీజేపీ సర్పంచులు బహిష్కరించి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, గీత కార్మికుల పెన్షన్ల వంటి ప్రభుత్వ పథకాలలో అర్హులైన నిరుపేదలకు కాకుండా ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ సర్పంచ్ బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేవని, ప్రస్తుతం పథకాల ఎంపికలో రాజకీయ జోక్యం ఉంటోందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై ఎంపీడీఓను వివరణ కోరినా సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. గీత కార్మికుల పెన్షన్లలోనూ అర్హులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అర్హులకు న్యాయం చేయకపోతే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ సర్పంచ్ సుంకరి మంజుల, రాఘవపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్‌గౌడ్, కప్రాయిపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి, మోదుగుబావిగూడెం సర్పంచ్ కట్టోకోలా శ్రీహరి, తుక్కాపురం సర్పంచ్ సంగపాక శ్రీవాణి, పుల్లాయిగూడెం సర్పంచ్ నరముల రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో 41 రోజుల అన్నదాన కార్యక్రమం ప్రారంభం

మేళ్లచెరువు జనంసాక్షి
మేళ్లచెరువు మండలంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 41 రోజుల పాటు నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. తొలిరోజు అన్నదానాన్ని గురుస్వామి కోన్‌రెడ్డి ఆదినారాయణరెడ్డి ధర్మపత్ని వెంకట్రావమ్మ, కుమార్తెలు సుజాత, సునీత తమ స్వంత ఖర్చులతో నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం అందించారు.మండల రెవెన్యూ అధికారి సుధారాణి, గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు రూ. 20 వేల విలువైన పిండి రుబ్బే యంత్రాన్ని ఆలయానికి విరాళంగా అందజేశారు.



ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప శివ మాల ధరించిన భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. దాతల కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆకాంక్షించారు. 41 రోజుల పాటు జరిగే అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ సమీక్ష

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి : మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ, (జనంసాక్షి): రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వామ్యం పెరిగేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. దేవరకొండ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. గ్రామాలు, పట్టణాల్లోని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కు నమోదు చేసుకోకుండా మిగిలి పోకూడదని అన్నారు.ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ పాలనలో కరోనా కష్టకాలం లో ప్రజలకు అందించిన సేవలను ఆయన గుర్తుచేశారు. గాజుల ఆంజనేయులు, టీవీఎన్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, ముత్యాల సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై జనంసాక్షి

పోరాటం అభినందనీయం!

❑పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ కొత్త దశరథ

❑కథనాలు వచ్చినా అధికారుల్లో కదలని మెదలు..

❑ ప్రజాక్షేమం కంటే నిర్లక్ష్యమే ముద్దైతుందా?

మాడుగులపల్లి నవంబర్ 5 (జనంసాక్షి):
ధర్మపురం ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ తీవ్ర నరకాన్ని, ప్రజల ఆవేదనను ప్రత్యక్షంగా తెలుసుకుని, నిష్పాక్షికంగా జనం సాక్షి దినపత్రికలో కథనాలు ప్రచురించడంపై గ్రామ సర్పంచ్ కొత్త దశరథ పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధికార యంత్రాంగానికి కళ్లు తెరిపించేలా, బాధితుల గొంతుకగా నిలిచిన పత్రిక తీరును ఆయన కొనియాడారు

అధికారులు నిద్రలేవకపోవడం వెనుక కారణమేంటి?
పత్రికల్లో వరుసగా వార్తలు వస్తున్నా, వినతిపత్రాలు అందుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని సర్పంచ్ ప్రశ్నించారు పత్రికా సాక్షిగా సమస్య తీవ్రత కళ్లముందు స్పష్టంగా కనిపిస్తున్నా, అధికారులలో చలనం రాకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందన్నారు. రెండు శాఖల మధ్య సరిహద్దు వివాదాన్ని నెపంగా చూపుతూ రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేసుకుంటున్నారని, ఈ బంతి ఆట వల్ల కాలనీలో రోగాలు విజృంభించి పేద ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని మండిపడ్డారు. జనం సాక్షి చూపిన నిజాలను ఆధారంగా చేసుకుని తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించి డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పోరాటం ఉధృతం చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు.



జనంసాక్షి

రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

○వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

○బాలెంలలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం



సూర్యాపేట(జనంసాక్షి):
సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పత్తికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర అందించడమే లక్ష్యంగా సీసీఐ ద్వారా కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పత్తిని సిద్ధం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని కోరారు.బాలెంల గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావడంతో పరిసర గ్రామాల పత్తి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎండీ ఫసియోదీన్ ముక్రం,మాజీ ఉపాధ్యక్షులు అనంతుల శ్యాంప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, సీసీఐ బయ్యర్ అమిత్, బాలెంల గ్రామ సర్పంచ్ గాలి నగేష్, ఉప సర్పంచ్ బుచ్చి రాములు, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, మామిడి మల్లయ్య, వార్డు సభ్యులు సరిపెల్లి మధు, నాయకులు పడిదల రాము, పల్స మధు, ఇంద్రకంటి పరమేష్, షేక్ రహీం, కోడి కిరణ్, పిల్లల నాగరాజు, మిల్లు నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సంక్షేమ వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

నూతనకల్ నవంబర్ 5 (జనంసాక్షి)

ప్రభుత్వ బాలుర షెడ్యూల్డ్ కులముల వసతిగృహము, బీసీ బాలికల వసతి గృహములను తహసిల్దార్ పి శ్రీనివాసరావు, ఎంపీఓ హరి సింగ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. షెడ్యూల్ కులముల వసతి గృహములో మొత్తము 66 మంది విద్యార్థులకు 56 మంది విద్యార్థులు హాజరైనారు ఫేషియల్ రికగ్నిషన్ అప్లికేషన్ ద్వారా హాజరు తీసుకోవడం జరుగుతున్నదని ఇబ్బంది తెలిపారు.వారు విద్యార్థులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోన్నారు. మెనూ ప్రకారం పప్పు ఎగ్స్ లను అందించినారు విద్యార్థులతో మాట్లాడినప్పుడు వసతిగృహంపరంగా మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నట్లుగా వారు తెలిపారు.విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తహసిల్దార్ కు తెలియజేయవలసిందిగా విద్యార్థులను కోరారు. ఎంపీఓ హరి సింగ్ ప్రభుత్వ బాలికల వెనకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు అనంతరం బాలికలకు షూ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ అధికారి జ్యోతి, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

○ ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం

○ నవంబర్ 30 వరకు నిబంధనలు వర్తిస్తాయి

○ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట (జనంసాక్షి):
శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా సవ్యంగా కొనసాగించడానికి ఈనెల 30 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని, సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు.ప్రజా జీవనానికి ఇబ్బందికి దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని పేర్కొన్నారు.అధిక శబ్దం వచ్చే స్పీకర్లు,డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు.ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని అన్నారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవని హెచ్చరించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.

కాంగ్రెస్ ఆరోపణలపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

హాలియా, నవంబర్ 5 జనంసాక్షి :
కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ నాయకులపై చేస్తున్న తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసం వద్ద బీఆర్ఎస్ నాయకులు. హాలియా మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్ తన వార్డు సమస్యలపై నిరసన వ్యక్తం చేయడానికి సంబంధించి కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై అనుముల మండల బి ఆర్ఎస్ . మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు త్రివంగా ఖండించారు.హాలియా మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్, తన వార్డుకు నిధులు లేదా అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఇవ్వడం లేదని మనస్తాపానికి గురయ్యారు. ఈ విషయాన్ని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ దృష్టికి తీసుకెళ్లడంతో, గత రెండు రోజుల క్రితం ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.దీనికి ప్రతిగా మరుసటి రోజు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలపై, ప్రత్యేకంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్పై వ్యక్తిగత విమర్శలు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూనే మీడియా సమావేశం నిర్వహించి, తమ స్థానాన్ని స్పష్టం చేశారు.



బీఆర్ఎస్ నేతల హెచ్చరిక
మీడియా సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ను లేదా బీఆర్ఎస్ పార్టీని విమర్శించిన వారిపై ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరగా ఉన్నాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రజలు తమకు న్యాయం చేస్తారని, తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి తగిన బదులు లభిస్తుందని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు.సమావేశానికి హాజరైన వారుఅనుముల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరకుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో . పట్టణ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, టీఆర్ఎస్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ సలహాదారులు కడమంచి శ్రీనివాస్, కర్ణ నర్సిరెడ్డి, నల్లగొండ సుధాకర్, అన్నపాక శ్రీనివాస్, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కునురెడ్డి భాస్కర్ రెడ్డి, లకముల మధుబాబు, సురభి రాంబాబు, చేగుంట కృష్ణ, ఎడవల్లి నాగరాజు, కూరాకుల రవికుమార్, చిట్టిపోలు శ్రీనివాస్, పెరుమాల రాంబాబు, రాయనబోయిన రామలింగం, ఆవుల సైదులు, రావులపాటి ఎల్లయ్య, పిల్లి వెంకట్, మహేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లిలో అండర్‌పాస్‌కు బదులు జంక్షన్ ఏర్పాటు చేయాలి

మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5(జనంసాక్షి):
చేనేత పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లి పట్టణ పరిధిలో జాతీయ రహదారి 930(పి)పై అండర్‌పాస్‌కు బదులుగా జంక్షన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అధ్యక్షతన, కమిషనర్ డి.అంజన్ రెడ్డి సమక్షంలో గురువారం నిర్వహించిన సాధారణ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.?గౌరెల్లి కొత్తగూడెం జంక్షన్ రహదారి నిర్మాణంలో భాగంగా పోచంపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో అండర్‌పాస్ నిర్మించేందుకు ప్రతిపాదించారు. అయితే ఇది పట్టణ ప్రధాన ప్రవేశ మార్గం కావడంతో అండర్‌పాస్ వల్ల పర్యాటకులు, చేనేత వ్యాపారులు, నిత్య ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని కౌన్సిల్ స్పష్టం చేసింది. స్థానికుల అభిప్రాయాల మేరకు జంక్షన్ నిర్మించా లని సంబంధిత శాఖలను కోరింది. ?దీంతో పాటు పట్టణంలో నీటి సరఫరా నిర్వహణ పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు శ్రీరాం మంజుల, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, చక్రపాణి, లింగస్వామి, రాపోలు కావ్య, దేవరాయ కుమార్, జినుకల లావణ్య, కోఆప్షన్ సభ్యులు ఎజాస్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో నేడే భీమ్ హోమ్ శంకుస్థాపనకు ఆర్.ఎస్.పి రాక



చిలుకూరు, నవంబర్ 05(జనంసాక్షి):
మండల కేంద్రములోని కందుకూరి గురవయ్య కుటుంబానికి స్వేరోస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో భీమ్ హోం నిర్మించనున్నట్లు జిల్లా ఈసీ మెంబర్ కందుకూరి ఉపేందర్ విలేకరులకు తెలిపారు. ఈ భీమ్ హోం భూమి పూజ కార్యక్రమానికి సుప్రీం స్వేరో, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నేడు ఉదయం 10:30 గంటలకు విచ్చేస్తున్నారని అన్నారు. నిరుపేద అయిన స్వేరో కందుకూరి గురవయ్య అకాల మరణంతో స్వేరో కుటుంబానికి స్వేరోస్ నెట్ వర్క్ అండగా ఉంటుందని చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. స్వేరో నెట్ వర్క్ రాష్ట్ర, జిల్లా కమిటీతో పాటు స్థానిక స్వేరో నెట్ వర్క్ గ్రామ,మండల కమిటీ, గ్రామ పెద్దలు సహకారంతో ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా అధ్యక్షుడు పిడమర్తి దశరథ స్వేరో పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. కావున ఈ మహత్తర కార్యక్రమంలో స్వేరోలు, అంబేద్కర్ అభిమానులు, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సాయి గ్రామర్ స్కూల్‌లో ఘనంగా దామోదర దీపోత్సవం

చిలుకూరు, నవంబర్ 05(జనంసాక్షి):



మండల కేంద్రములోని సాయి గ్రామర్ స్కూల్‌లో పవిత్ర దామోదర మాసం సందర్భంగా ఇస్కాన్ సంస్థ సభ్యురాలు బోనగిరి హైమ ఆధ్వర్యంలో విద్యార్థులు, భక్తిశ్రద్ధలతో దామోదర దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ దామోదరుడి (శ్రీకృష్ణుడు) చిత్రపటం ఎదుట విద్యార్థులందరూ నేతి దీపాలు వెలిగించి, దామోదర అష్టకం పఠిస్తూ భక్తితో హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గవిని ఆంజనేయులు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పట్ల విద్యార్థులకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దామోదర మాసంలో దీపదానం చేయడం వల్ల జీవితంలో అజ్ఞానం తొలగి, సద్బుద్ధి, విజ్ఞానం లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు దీప్తి, ఉమా, అనూష, అరుణ, ఇందిరా, ఇందు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వివో భవన నిర్మాణానికి శంకుస్థాపన

సీత్యాతండలో భూమిపూజ చేసిన సర్పంచ్ ఉమారాణి-వెంకన్న

మాడ్గులపల్లి, నవంబర్ 5 (జనంసాక్షి):



మండల పరిధిలోని సీత్యాతండ గ్రామంలో విలేజ్ ఆర్గనైజేషన్ (వివో) భవన నిర్మాణానికి గురువారం గ్రామ సర్పంచ్ రాయరపు ఉమారాణి – వెంకన్న ఘనంగా శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులతో కలిసి భవన నిర్మాణ స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ చేశారు అనంతరం సర్పంచ్ రాయరపు ఉమారాణి–వెంకన్న మాట్లాడుతూ గ్రామ సర్వాంగీణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు స్వయం సహాయక మహిళా సంఘాలు నిర్వహించే సమావేశాలు, ఆర్థిక లావాదేవీలు వివిధ వ్యాపార కార్యకలాపాలకు సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, వారి సదుపాయం కోసం ఈ వివో భవన నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు మహిళా సాధికారతకు, గ్రామ ప్రగతికి పంచాయతీ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సైదా నాయక్, పంచాయతీ కార్యదర్శి లింగంపల్లి వెంకన్న, వార్డు సభ్యులు బాణావత్ సతీష్, వాంకుడోత్ ప్రమీల సంతోష్, రంజిత్ కుమార్, నాయకులు మాడ్గుల సుక్కయ్య, నరేందర్, దేవేందర్, రమేష్, గ్రామ మహిళా సంఘాల ప్రతినిధులు, వివో ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ సబ్ కలెక్టర్‌గా కరోలిన్ చింగ్తియాన్ మావి బదిలీ

ఆమె స్థానంలో స్పెషల్ గ్రేడ్

డిప్యూటీ కలెక్టర్ బత్తుల వనజ రాణి నియామకం



దేవరకొండ, నవంబర్ 05 (జనంసాక్షి):
దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి అస్సాం?మేఘాలయ రాష్ట్రాలకు బదిలీ అయ్యారు . ఆమె స్థానంలో ప్రస్తుతం నల్గొండలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న బత్తుల వనజ రాణిని దేవరకొండ సబ్ కలెక్టర్‌గా నియమించే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. అధికారిక ప్రకటన వెలువడితే దేవరకొండ సబ్ కలెక్టర్ మార్పుపై స్పష్టత రానుంది.

నాయకులను హతమార్చినంత మాత్రాన ప్రజా ఉద్యమాలు ఆగవు

- బత్తుల భీష్మారావు పోరాటం నేటి యువతకు స్ఫూర్తి
- అమరవీరుల ఆశయ సాధనకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తాం
- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బి. నర్సారెడ్డి

భద్రాచలం నవంబర్ 05 (జనంసాక్షి):



ప్రజా సంక్షేమం కోసం పోరాడే నాయకులను హతమార్చినంత మాత్రాన ప్రజా ఉద్యమాలు ఆగవని, అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను మరింత ఉధృతంగా కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బి. నర్సారెడ్డి స్పష్టం చేశారు. గిరిజన, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం బత్తుల భీష్మారావు చేసిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్థానిక చంద్రబాబునగర్‌లో గురువారం బత్తుల భీష్మారావు 41వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. తొలుత 20వ వార్డు సభ్యురాలు ఇర్ఫా, సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలు డి. సీతాలక్ష్మి భీష్మారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాదెండ్ల లీలావతి అధ్యక్షతన జరిగిన సభలో నర్సారెడ్డి మాట్లాడారు. చింతూరు, వీఆర్‌పురం, కూనవరం మండలాల్లో గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం భీష్మారావు రాజీలేని పోరాటాలు నిర్వహించారని తెలిపారు. పెత్తందారులు, భూస్వాముల దోపిడీని ఎండగడుతూ రైతులు, కూలీలను ఐక్యం చేసి పోరాటాలు సాగించారని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు, చంద్రం, యలమంచి సీతారామయ్య తదితరులు మార్క్సిస్టు పార్టీ ఉద్యమాన్ని నిర్మించి పేదలకు ఎర్రజెండా అండగా నిలిచారని గుర్తుచేశారు. గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు భీష్మారావు, బండారు చంద్రరావు చేసిన కృషిని ఓర్వలేక నక్సలైట్లు కాంగ్రెస్ గూండాలతో చేతులు కలిపి వారిని కిరాతకంగా హతమార్చారని నర్సారెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలపై పర్యటిస్తున్న సమయంలో భీష్మారావు, బండారు చంద్రరావు, కుంజా బుజ్జి, సున్నం రాజయ్య ప్రయాణిస్తున్న వాహనాన్ని అడ్డుకుని దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ దాడిలో భీష్మారావు అక్కడికక్కడే మృతిచెందగా, బండారు చంద్రరావు 30 రోజులపాటు మృత్యువుతో పోరాడి వీరమరణం పొందారని గుర్తుచేశారు. అమరవీరులకు నిజమైన నివాళి అర్పించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని నర్సారెడ్డి అన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వాలు, అసాంఘిక శక్తులు దాడులకు పాల్పడుతూనే ఉన్నాయని విమర్శించారు. పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావును సైతం కాంగ్రెస్ నాయకులే హత్య చేయించి, ఆ నేరాన్ని సంబంధం లేని వ్యక్తులపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ప్రజా సమస్యలపై పోరాటాలను ఆపే ప్రసక్తే లేదని, రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్. అజయ్‌కుమార్, ధనకొండ రాఘవయ్య, కనకశ్రీ, డి. రామకృష్ణ, రవీందర్, నాగలక్ష్మి, రాధ, రవి తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబా మందిరం అభివృద్ధికి కృషి

నడిగూడెం(జనంసాక్షి) :
మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా మందిర 25వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం అనంతరం బాబా వారికి పుష్పాలంకరణ చేశారు.ఈ సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్,గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు.షిర్డీ సాయిబాబా మందిరంఅభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.షిర్డీ సాయిబాబా ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. రెండు రోజులపాటు ఘనంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు.ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలను కమిటీ సభ్యులు సన్మానించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాబా వారిని దర్శించుకున్నారు.భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





దామల్ల లక్ష్మి చిత్రపటానికి ప్రెస్ క్లబ్ సభ్యుల ఘన నివాళి

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం

తిరుమలాయపాలెం, నవంబర్ 5 (జనంసాక్షి):

తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ సభ్యుడు, బీరోలు గ్రామానికి చెందిన దామల్ల భాస్కర్ మాతృమూర్తి దామల్ల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం బీరోలు గ్రామంలో నిర్వహించిన ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యులు లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రునివాళులు అర్పించారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దామల్ల లక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని శోక సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మేకల రాజు, ఉపాధ్యక్షులు కూరపాటి విజయ్ కుమార్, కోశాధికారి ఉబ్బని సుందర్, సభ్యులు కామల్ల వీరన్న, గాదరి వెంకన్న, కూరపాటి ఉపేందర్, దామల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు: కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్

కామేపల్లి, నవంబర్ 5(జనంసాక్షి):



రానున్నదీపావళి పండుగను పురస్కరించుకుని కామేపల్లి మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న దుకాణాలు బాణసంచా (ఫైర్ క్రాకర్స్) దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతులు, లైసెన్సులు పొందాలని కామేపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్సై) పి. శ్రీకాంత్ స్పష్టం చేశారు. అనుమతులు కలిగిన వ్యాపారులు మాత్రమే ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత ప్రదేశాలలో, అగ్నిమాపక శాఖ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ షాపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, పండుగను ఆసరాగా చేసుకుని బాణ సంచాను నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయాలు జరిపినా,లేదా అధిక ధరలకు అమ్మితే తమ దృష్టికి వచ్చిన దుకాణాలపై చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటామని స్పష్టం చేశారు. వ్యాపారు లందరూ ఈ విషయాలను గమనించి, పోలీసు. అగ్నిమాపక శాఖా అధికారుల నియమ నిబంధనలకు కట్టుబడి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి

- ఏనుగుల రాకేష్‌రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతుగా సమన్వయంతో పనిచేయాలి
- బీఆర్ఎస్ శ్రేణులకు రావులపల్లి రాంప్రసాద్ పిలుపు



భద్రాచలం నవంబర్ 05 (జనంసాక్షి)

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతుగా ఎన్నికల ప్రక్రియలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన పట్టభద్రుడు ఓటరుగా నమోదయ్యేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా అర్హులను గుర్తించి, ఆన్‌లైన్ ఓటరు నమోదు విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన వివరాలు అందించి, నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని కోరారు.ప్రతి నాయకుడు, కార్యకర్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని వ్యక్తిగత బాధ్యతగా భావించి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అర్హత ఉన్న ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకుండా సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని రాంప్రసాద్ కోరారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకుంటూ ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.

చేతివృత్తుల అభ్యున్నతికే 'పీఎం విశ్వకర్మ'

శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు

ఖమ్మం, (జనంసాక్షి) :



దేశంలోని సంప్రదాయ చేతివృత్తుల కళాకారులు ఆర్థిక స్వావలంబన సాధించేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మకంగా 'పీఎం విశ్వకర్మ యోజన' పథకాన్ని అమలు చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు పేర్కొన్నారు. నగరంలో కొనసాగుతున్న పీఎం విశ్వకర్మ శిక్షణ కేంద్రాన్ని, లబ్ధిదారులను గురువారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీఎస్ యాదవ్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడి, అందిస్తున్న నైపుణ్య శిక్షణ, కేంద్ర ప్రభుత్వ సాయం, ఉపకార వేతనం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. చేతివృత్తుల వారికి ఆధునిక నైపుణ్యాలను నేర్పించడంతో పాటు పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సాయం, పూచీకత్తు లేని రుణాలను కేంద్రం అందిస్తోందని వివరించారు. మహిళలు కూడా పెద్దఎత్తున ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని స్వయం ఉపాధి సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగినప్పుడే 'వికసిత్ భారత్-2047' లక్ష్యం సాకారమవుతుందని తెలిపారు. అర్హులైన వారందరికీ ఈ పథకంపై అవగాహన కల్పించి లబ్ధి చేకూరేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మందడపు సుబ్బారావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు గంధసిరి వీరభద్రం గౌడ్, పిల్లలమర్రి వెంకట్, జిల్లా కార్యదర్శులు మేడ సంపత్, లింగబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పేద ముస్లిం యువతి పెళ్లికి బీఆర్ఎస్ నేత భరోసా

ఖమ్మం, (జనంసాక్షి) :

నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ కాలనీకి చెందిన పేద ముస్లిం యువతి వివాహానికి బీఆర్ఎస్ నాయకుడు భూక్యా అశోక్ అండగా నిలిచారు. కాలనీలోని రోడ్ నంబర్-7లో నివాసం ఉంటున్న షేక్ వలి కుమార్తె యాస్మిన్ వివాహం ఈ నెల 6న జరగనుంది. ఈ క్రమంలో వివాహ పత్రిక అందుకున్న ఆయన గురువారం యువతి నివాసానికి వెళ్లారు. యాస్మిన్‌ను తన సొంత ఆడపడుచుగా భావించి పెళ్లి కానుకగా పట్టుచీరతో పాటు ఆర్థిక సాయం అంద జేశారు. ఏ కష్టం వచ్చినా అన్నలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. పేద కుటుంబానికి బాసటగా నిలిచిన అశోక్‌ను కాలనీవాసులు, స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్సై సురేష్‌కు సన్మానం

తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :

స్థానిక ఠాణా ఎస్సై పోగుల సురేష్‌ను గురువారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కట్కూరి శ్రీనివాసరెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యలపై ఎస్సైతో చర్చించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుండాల లింగయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు కొత్తపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.





ఇంద్రియాలలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5(జనం సాక్షి):

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇంద్రియాల గ్రామంలో లబ్ధిదారురాలు బద్దం వనజ రాజు ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, ఉపాధ్యక్షుడు మహిపాల్ నాయక్, నాయకులు దయాకర్, బాల నరసింహ, పట్నం శివ, రాజారాం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో సోమ్‌లాల్

కామేపల్లి, నవంబర్ 5(జనంసాక్షి):



కామేపల్లి మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీ-జీ రామ్ జీ) కింద చేపడుతున్న పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ధరావత్ సోమలాల్ గురువారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. మండలంలోని సర్వాయకుంట, కొండారెడ్డి కుంట తదితర ప్రాంతాల్లో కూలీలు పెద్ద సంఖ్యలో నిర్వహిస్తున్న వివిధ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పనుల ప్రగతిని అడిగి తెలుసుకుంటూ, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి కావాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సరిగ్గా నిర్వహించాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బర్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర రాంబాబు,ఉపాధి హామీ సిబ్బంది, మురామేస్త్రీలు స్థానిక కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల నిరీక్షణకు తెర..

సంజీవరెడ్డిపాలెం కల్వర్ట్ నిర్మాణానికి శ్రీకారం!

సర్పంచ్ మందా నాగరాజు చొరవతో

ప్రారంభమైన పనులు.. గ్రామస్తుల్లో హర్షం..

భద్రాచలం నవంబరు 05 (జనంసాక్షి)

ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండి, గ్రామస్తుల రాకపోకలకు ఆటంకంగా మారిన కల్వర్ట్ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. బూర్గంపహాడ్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవరెడ్డిపాలెం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్య పరిష్కారానికి సర్పంచ్ మందా నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలో కల్వర్ట్ నిర్మాణం పూర్తికాకపోవడంతో స్థానికులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గతంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు తమ సమస్యను సర్పంచ్ మందా నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. కల్వర్ట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చొరవ చూపడమే కాకుండా, స్వయంగా పనుల వద్దకు చేరుకుని నిర్మాణ పురోగతిని పరిశీలిస్తున్నారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారమయ్యే దిశగా పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను గుర్తించి, పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ మందా నాగరాజు చొరవతో కల్వర్ట్ నిర్మాణం పూర్తయితే గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడనుండటంతో సంజీవరెడ్డిపాలెం గ్రామంలో సంతోషం వ్యక్తమవుతోంది.





హోల్‌సేల్ ఫ్రూట్స్ మర్చంట్ వెల్ఫేర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 5 (జనంసాక్షి)

హోల్‌సేల్ ఫ్రూట్స్ మర్చంట్ వెల్ఫేర్ యూనియన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా షేక్ జానీ మియా, గౌరవ అధ్యక్షులుగా ఏ.మల్లికార్జున్‌రావు , ఉపాధ్యక్షులుగా షేక్ అబ్దుల్ నబీ , ప్రధాన కార్యదర్శిగా గరగ శ్రీనివాస్ , సహాయ కార్యదర్శిగా ఎన్. వెంకటేశ్వర్లు , కోశాధికారిగా ఎండీ ఉస్మాన్ అలీ , గౌరవ సలహాదారుగా ఏ. శ్రీనివాసరావు , కమిటీ సభ్యులుగా షేక్ కరీం , షేక్ ఖాసిం లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఖానాపురంలో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుకు మూడు ఎకరాల 10 గుంటల స్థలం కేటాయించి , మార్కెట్ నిర్మాణానికి రూ.18.72 కోట్లు మంజూరు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తయితే సుమారు 10 వేల మందికి జీవనోపాధి లభిస్తుందని పేర్కొన్నారు . ఫ్రూట్ మార్కెట్‌కు త్వరితగతిన శంకుస్థాపన చేసి , నిర్మాణ పనులు ప్రారంభించాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నూతన కమిటీ సభ్యులు కోరారు.

ముంపు బాధిత రైతులను ఆదుకోవాలి

సర్వే చేపట్టి పరిహారం అందించాలి

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు



ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 5 (జనంసాక్షి)

ముంపు బాధిత రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించాలని తెలంగాణ –రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ముంపు తుఫాన్ ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసిందని ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం హేమంతరావు ఒక ప్రకటన విడుదల చేశారు. సత్తుపల్లి, అశ్వారావుపేట, పెనుబల్లి, కల్లూరు, దమ్మపేట, తల్లాడ, సుజాతనగర్, పాల్వంచ, కొణిజర్ల మండలాల్లో రైతాంగాన్ని తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా చేతికి వచ్చిన వరి ముంపు తుఫాన్తో వచ్చిన భారీ వర్షానికి నేలకొరిగిపోయిందని హేమంతరావు తెలిపారు. వరితో పాటు వాణిజ్య పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. మొత్తం ముంపు బాధిత మండలాల్లో సమగ్ర సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల వారీగా పంట నష్టాన్ని అంచనా వేయాలని, తక్షణ పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక పక్క ఎలినినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు అనేక కష్ట నష్టాలకోర్చి ఈ ఏడాది పంటలను సాగు చేశారని కానీ చేతికి వచ్చే సమయంలో ముంపు తుఫాన్ నోటికాడ ముద్ద తీసేసిన చందంగా దెబ్బతీసిందన్నారు. రైతాంగం మరో రెండేళ్లు కోలుకోలేనివిధంగా దెబ్బతిన్నారని ఆయన తెలిపారు. వరికి ఎకరానికి రూ. 30వేలు, వాణిజ్య పంటలకు రూ. 50వేల చొప్పున –పరిహారం ఇవ్వాలన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పేదలకు తక్షణ పరిహారం అందించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతటి విపత్తు సమయంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి సరికాదని తక్షణం పరిహారాన్ని ప్రకటించాలని –ఆయన డిమాండ్ చేశారు.

గ్రామీణ రహదారి భద్రతపై

పోలీసుల అవగాహన

150 మందితో కమిటీ సమావేశం



చింతపల్లి నవంబర్ 05(జనంసాక్షి)

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మిషన్ ఆర్ఆర్ఆర్ ? గ్రామ రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది, డీటీఆర్ఓ సిబ్బందితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిపి సుమారు 150 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, గ్రామ రహదారి భద్రతా కమిటీల బాధ్యతలు, పాత్రపై అధికారులు వివరంగా చర్చించారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.అనంతరం సమావేశంలో పాల్గొన్న వారందరితో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో సోమ్‌లాల్



కామేపల్లి, నవంబర్ 5 (జనంసాక్షి):

కామేపల్లి మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీ–జీ రామ్ జీ) కింద చేపడుతున్న పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ధరావత్ సోమలాల్ గురువారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ?మండలంలోని సర్వయకుంట, కొండారెడ్డి కుంట తదితర ప్రాంతాల్లో కూలీలు పెద్ద సంఖ్యలో నిర్వహిస్తున్న వివిధ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పనుల ప్రగతిని అడిగి తెలుసుకుంటూ, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి కావాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సరిగ్గా నిర్వహించాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బర్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర రాంబాబు,ఉపాధి హామీ సిబ్బంది, మురామేస్త్రీలు స్థానిక కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల వైద్యానికి రూ.12 లక్షల సాయం కోరిన ఎమ్మెల్యే



భద్రాచలం నవంబర్ 05 (జనంసాక్షి)

భద్రాచలం నియోజక వర్గానికి చెందిన ముగ్గురు నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి, లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖలు పంపించారు. రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బోడెపూడి రవికుమార్‌కు రూ. 5 లక్షలు, భగవాన్ దాస్ కాలనీకి చెందిన నక్క రాంబాబుకు రూ. 2 లక్షలు, వెంకటేశ్వర కాలనీకి చెందిన నానవరపు శ్రీనివాసరావుకు రూ. 5 లక్షల చొప్పున వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న బాధితులకు త్వరితగతిన ఆర్థిక సాయం మంజూరు చేసి, మెరుగైన వైద్య సేవలు పొందేందుకు సహకరించాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తి సాహిత్యానికి సంగీత రూపం.. 'శతరాగ దాశరథి' గ్రంథావిష్కరణ

దాశరథి శతకంలోని 103 పద్యాలకు 103 రాగాల్లో స్వరరచన

భద్రాచలం నవంబర్ 05 (జనంసాక్షి)

భక్త రామదాసు రచించిన దాశరథి శతకంలోని పద్యాలను సంగీత రూపంలో అందిస్తూ ప్రముఖ గాయని జి. శ్రీ రామ రత్న రూపొందించిన 'శతరాగ దాశరథి' గ్రంథాన్ని భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. దామోదర్‌రావు గురువారం ఆవిష్కరించారు. దాశరథి శతకంలోని 103 పద్యాలకు 103 విభిన్న రాగాల్లో స్వరరచన చేసి, వాటి స్వర వివరాలు, పద్యాల తాత్పర్యాలతో ఈ గ్రంథాన్ని రూపొందించారు. భక్త రామదాసు భక్తి సాహిత్యానికి సంగీత రూపాన్ని అందించడం విశేషమని ఈ సందర్భంగా ఈవో పేర్కొన్నారు. ప్రతి పద్యాన్ని ప్రత్యేక రాగంలో స్వరపరచడం ద్వారా వాటిలోని భావాన్ని, అంతర్లీన భక్తి తత్వాన్ని పాఠకులకు, సంగీత ప్రియులకు చేరువ చేసేలా గ్రంథాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. తెలుగు సాహిత్యం, భక్తి సంగీతం, భక్త రామదాసు కీర్తి ప్రతిష్ఠలను భావితరాలకు అందించేందుకు ఈ గ్రంథం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, దేవస్థానం రామాయణ పారాయణదారు ఎస్.టి.జి. అంతర్వేది కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.



దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న బీజేపీ!

○ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి

○సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు



ఖమ్మం రూరల్, నవంబర్ 5 (జనంసాక్షి): దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ, ప్రజా హక్కులను కాలరాస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మత విద్వేషాలను రెచ్చగొట్టడమే బీజేపీ పాలనలో ప్రధాన అజెండాగా మారిందని విమర్శించారు.

గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెంలో గంగవరపు శ్రీనివాసరావు భవనంలో నిర్వహించిన అమరవీరుల వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. తొలుత అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గుర్రం అచ్చయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. గ్రామ కార్యదర్శి అవిరేని వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల్లో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం పోటు రంగారావు మాట్లాడుతూ.. దేశంలోని ఖనిజ సంపద నుంచి బ్యాంకులు, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రభుత్వ రంగ బీమా సంస్థల వరకు ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తూ అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు కేంద్రం అప్పగిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటు హక్కును దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఓటు నమోదు కోసం పూర్వీకుల ఆధారాలు కోరడం సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే చర్యగా అభివర్ణించారు. ఇటువంటి నిబంధనలతో దళితులు, మైనార్టీలు, గిరిజనులు, మహిళలు సహా పేద వర్గాల ఓటు హక్కుకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఒకవైపు నిత్యావసర ధరలు పెరిగి ప్రజల జీవనం భారంగా మారుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడంతో పాటు కార్పొరేట్ అనుకూల విధానాలను తిప్పికొట్టేందుకు యువత, విద్యార్థులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో చైతన్యం తీసుకొచ్చి ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమం లో పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, జిల్లా నాయకుడు మలీదు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వై.ఉపేందర్, డివిజన్ నాయకులు రెంటాల యాదగిరి, కుర్ర వెంకన్న,వీర్ల వెంకట అప్పారావు, శీలం పూలమ్మ, బాలిన యాదగిరి, గుడిచుట్టు మాధవరావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, మహంకాళి వెంకన్న, శీలం లెనిన్, తోకల పెద్ద వెంకన్న, బందెల లలిత, రెంటాల రూప, కొట్టే సత్యవతి, దొండేటి సత్యం, మహిళా సంఘం నాయకులు పాకాలపాటి స్వరూప, అవిరేని పుష్ప, కొట్టే రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ముస్లిం లీగ్

○పొత్తు కుదిరితే కాంగ్రెస్‌తో... లేదంటే ఒంటరిగానే పోటీ

○రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదుగుతాం

○ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలపై రాష్ట్ర అధ్యక్షుడు షకీల్



ఖమ్మం, (జనంసాక్షి) : ప్రజా సమస్యల పరిష్కారమే ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ప్రధాన ధ్యేయమని, రానున్న ఖమ్మం నగరపాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదిరితే కలిసి పోటీ చేస్తామని, లేనిపక్షంలో ఒంటరిగానే బరిలోకి దిగుతామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది మహమ్మద్ షకీల్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. బాజీబాబా అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ముస్లిం లీగ్‌ను తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ప్రజా స్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, మతసామరస్య సాధనకు తమ పార్టీ నిరంతరం శ్రమిస్తుందన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే పార్టీ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. జిల్లాలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో విస్తరించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. బాజీబాబా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి చీమకుర్తి బ్రహ్మచారి, ఆటో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ హనీఫ్, కోశాధికారి సర్వర్ పాషా, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షురాలు ఫర్హీన సుల్తానా, మహిళా అధ్యక్షురాలు షేక్ జరీనా, నాయకులు హరి బహదూర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



టేకుల చెరువు పంచాయతీ కార్యాలయంలో చోరీ

○ తాళం పగలగొట్టి రికార్డులు చిందరవందర.. కీలక పత్రాలే లక్ష్యమా?

○ నగదు లేని కార్యాలయంలో దొంగతనం వెనుక మర్మమేంటి?

○ భద్రతను కట్టుదిట్టం చేయాలని సర్పంచ్ బోళ్ళ సైదమ్మ విజ్ఞప్తి..





బూర్గంపహాడ్ నవంబరు 05 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం టేకుల చెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కార్యాలయ తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు రికార్డులు, దస్త్రాలను చిందరవందరగా పడవేశారు. కొన్ని ముఖ్యమైన పత్రాలు కనిపించకుండా పోయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పెద్ద మొత్తంలో నగదు ఉండదనే విషయం తెలిసినప్పటికీ దుండగులు కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకోవడం పలు సందేహాలకు తావిస్తోంది. కేవలం నగదు కోసమే చోరీకి పాల్పడ్డారా? లేక ఏవైనా కీలకమైన పంచాయతీ రికార్డులను లక్ష్యంగా చేసుకున్నారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో భద్రపరిచే రికార్డులు గ్రామాభివృద్ధి, ప్రజా పరిపాలనకు సంబంధించిన కీలక ఆధారాలు కావడంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమైన పత్రాలు మాయమయ్యాయా? లేక వాటిని దెబ్బతీసే ఉద్దేశంతోనే దుండగులు కార్యాలయంలోకి ప్రవేశించారా? అనే కోణంలోనూ విచారణ జరగాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని టేకుల చెరువు గ్రామ సర్పంచ్ బోళ్ళ సైదమ్మ ఉన్నతాధికారులను కోరారు. చోరీకి పాల్పడిన వారిని గుర్తించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యాలయంలోని రికార్డులు, దస్త్రాలను పరిశీలించి ఏవైనా కీలక పత్రాలు కనిపించకుండా పోయాయా అన్నది నిర్ధారించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలో భద్రతను కట్టుదిట్టం చేయాలని సర్పంచ్ సూచించారు. దుండగుల ఉద్దేశాన్ని వెలుగులోకి తీసుకొచ్చి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రుల ఓటరు నమోదులో బీఆర్ఎస్ నేతల చొరవ

అర్హులైన పట్టభద్రుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

బూర్గంపహాడ్ నవంబరు 05 (జనంసాక్షి)

ఉమ్మడి వరంగల్ – ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా బూర్గంపహాడ్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం పలువురు పట్టభద్రుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల్ రాజేందర్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావు, యువజన విభాగం అధ్యక్షుడు సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, వార్డు సభ్యుడు తిరుపతి ఎసోబు, మూడ్ మణికంఠ, బాణోత్ శ్రీను, చట్టు ఆంజనేయులు, పంగి సురేష్, గుగులోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబరు 6, 2026 చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులు గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు.



అంగరంగ వైభవంగా శ్రీ కనకదుర్గాదేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

కల్లూరు నవంబర్ 05(జనంసాక్షి)
కల్లూరు పట్టణ శివారు పెద్ద చెఱువు కట్ట మీద ఉన్న శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీకనకదుర్గ దేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు పోట్రు కృష్ణయ్య, సూరమ్మ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ సాంప్రదాయ బద్ధంగా అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. కనకదుర్గాదేవి ఆలయమునకు మంగళ వాయిద్యాలు నడుమ, మామిడి తోరణాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పుణ్యాహవాచనము, మండపార్చన, కనకదుర్గ అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకములు నిర్వహించారు. తదుపరి కనకదుర్గ అమ్మవారిని ప్రత్యేకంగా పట్టు వస్త్రములు, పూలమాలలు, ఆభరణములు, సుగంధ ద్రవ్యములతో సజీవ జీవకళ ఉట్టిపడేలా దుర్గామాతను సుందరంగా అలంకరించి అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చన, కుంకుమార్చన, వంటి ప్రత్యేక పూజలు నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారి సన్నిధిలో లోకకళ్యాణార్థం దుర్గా హోమము, పూర్ణాహుతి, మహానైవేద్య, నీరాజన, మంత్ర పుష్పములు, మంగళ నీరాజనం, తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా తరలివచ్చిన భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి చండీ హోమంలో పాల్గొన్నారు. అర్చకుల ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.





అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి వార్డ్ కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్, బొల్లం శంకర్ గౌడ్, పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి చండీ హోమం లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ శివాంజనేయ, కనకదుర్గమ్మ ఆలయాల నిర్వా కమిటీ సభ్యులు పోట్రు కృష్ణయ్య బయ్యారపు నరేందర్ వలసాల మోహన్ రావు, సురేష్, వలసాల నరేంద్రబాబు , పోట్రు బాలకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను శాలువాలతో సాంప్రదాయపద్ధంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామ పంచాయతీగా "ఇల్లూరు" ఎంపిక

కులమత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి

మధిర, నవంబర్ 5 (జనంసాక్షి):



కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామాల్లోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పారిశుధ్య కార్యక్రమాలు ఇతర వాటిలి పరిగణలోకి తీసుకొని గ్రామపంచాయతీలను పీఎం ఏ జె ఏ వై ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ద ఆదర్శ గ్రామపంచాయతీలను ఎంపిక చేయటం జరిగింది. దానిలో భాగంగా మధిర మండలం నుండి ఇల్లూరు గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి చేకూరి ఆదిలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని కులమత రాజకీయాలకు అతీతంగా ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, భవిష్యత్తులో కూడా అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేపట్టి ఆదర్శ గ్రామంగా ముందుకు వెళ్తామని అన్నారు.ఈ సందర్భంగా ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం పట్ల కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన జిల్లా, మండల అధికారులకు సర్పంచి చేకూరి ఆదిలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నూర్ బాషా, దూదేకులకు కాంగ్రెస్ సర్కార్ కానుక

కోకాపేటలో 2 ఎకరాల స్థలం, రూ. 3 కోట్ల నిధులు మంజూరు

ఆత్మగౌరవ భవన నిర్మాణ ప్రాసీడింగ్స్ అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, వి. హనుమంతరావు

సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నంకు జేఏసీ నేతల కృతజ్ఞతలు

ఇది సమాజం ఉమ్మడి ఆస్తి.. అందరం కలిసి నిర్మిద్దాం: రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా

ఖమ్మం, (జనంసాక్షి):
రాష్ట్రంలోని నూర్ బాషా, దూదేకుల ముస్లిం మైనార్టీల దశాబ్దాల కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాకారం చేసింది. సమాజ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచే భవన నిర్మాణానికి హైదరాబాద్‌లోని కోకాపేటలో 2 ఎకరాల విలువైన స్థలాన్ని, నిర్మాణ పనుల నిమిత్తం రూ. 3 కోట్ల నిధులను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత వి. హనుమంతరావు చేతుల మీదుగా నూర్ బాషా దూదేకుల జేఏసీ నాయకత్వానికి అందజేశారు. ఈ పత్రాలను జేఏసీ చైర్మన్ బాబ్జాని, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా, ప్రెస్ ఇన్‌చార్జ్ బడే సాబ్ స్వీకరించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ బాబ్జాని, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గంగా ఉన్న నూర్ బాషా, దూదేకుల గుర్తింపును గౌరవించి, విలువైన స్థలంతో పాటు నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు, సీనియర్ నేత వి. హనుమంతరావుకు యావత్ సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల సమాజ అభ్యున్నతికి బాసటగా నిలిచిన ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు స్పష్టం చేశారు. అనంతరం జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దూదేకుల కుటుంబాలను ఉద్దేశించి మీడియా వేదికగా మాట్లాడుతూ.. ఈ ప్రొసీడింగ్ చేతికి వచ్చినంత మాత్రాన ఇది ఏ ఒక్కరి సొంత జాగీరు కాదని, యావత్ నూర్ బాషా, దూదేకుల సమాజానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని సంఘాల పెద్దలను, నాయకులను కలుపుకొని హైదరాబాద్‌లో ఒక విస్తృత స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తామని, అందరి సలహాలు, సూచనలు స్వీకరించి సమష్టి భాగస్వామ్యంతో మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ భవనాన్ని వైభవంగా నిర్మించుకుందామని పిలుపు నిచ్చారు. సమాజంలో ఎవరూ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, సోషల్ మీడియా గ్రూపుల్లో అభ్యంతరకర పోస్టులు పెట్టకుండా సంయమనం పాటించాలని కోరారు. ఎవరికైనా సందేహాలుంటే నేరుగా ప్రెసిడెంట్ లేదా వర్కింగ్ ప్రెసిడెంట్‌లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని ఆయన సూచించారు. భవన కేటాయింపుతో పాటు సమాజ సమగ్ర అభివృద్ధి కోసం తక్షణమే ప్రత్యేక నూర్ బాషా, దూదేకుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సయ్యద్ బాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వక్ఫ్ బోర్డు, రాష్ట్ర హజ్ కమిటీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్లలో దూదేకులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, జనాభా దామాషా ప్రకారం రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో తగిన వాటా ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను తక్షణమే కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





గిరిజన విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు

- 225 మంది గురుకుల డిగ్రీ విద్యార్థులకు ఉచిత శిక్షణ
- ఐటీడీఏ పీవో బి. రాహుల్ ప్రత్యేక చొరవ

భద్రాచలం నవంబరు 05 (జనంసాక్షి)
గిరిజన విద్యార్థులను ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతో ప్రపంచ స్థాయి ఉద్యోగ పోటీకి సిద్ధం చేయడమే లక్ష్యంగా ఐటీడీఏ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఐటీడీఏ పీవో బి. రాహుల్ చొరవతో ఖమ్మం, దమ్మపేట, కొత్తగూడెం, మణుగూరు గురుకుల డిగ్రీ కళాశాలలకు చెందిన 225 మంది విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందించారు. ఈమారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సైబర్ నేరాల నుంచి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎలా రక్షించుకోవాలి, డిజిటల్ వేదికల ద్వారా ఉత్పత్తులకు మార్కెటింగ్ ఎలా చేయాలి, సొంత బ్రాండ్‌ను ఎలా అభివృద్ధి చేసుకోవాలి వంటి అంశాలపై నిపుణులతో శిక్షణ ఇప్పించారు. విద్యార్థుల ఆసక్తి, ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి ఆగస్టు 28 నుంచి అక్టోబరు 7 వరకు 40 రోజులపాటు మొత్తం 100 గంటల శిక్షణ అందించారు. డాటా ప్రో కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన అధ్యయన సామగ్రిని అందించారు.
శిక్షణ కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో బి. రాహుల్ స్వయంగా పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రైవేటు సంస్థల్లో వేలాది రూపాయలు వెచ్చించి నేర్చుకోవాల్సిన ఆధునిక కోర్సుల లోను ఉచితంగా అందించడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ పీవోకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంపై ఖమ్మం ప్రిన్సిపాల్ రజనీ, దమ్మపేట ప్రిన్సిపాల్ స్పందన, కొత్తగూడెం ప్రిన్సిపాల్ అనురాధ, మణుగూరు ప్రిన్సిపాల్ రవి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉద్యోగావకాశాలకు దోహదపడే ఖరీదైన కోర్సులను ఉచితంగా అందించడం పీవో దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.
గిరిజన విద్యార్థులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తూ, మారుతున్న కాలానికి అనుగుణంగా వారిని తీర్చిదిద్దేందుకు ఐటీడీఏ పీవో రాహుల్ చేస్తున్న కృషి అభినందనీయమని గురుకులం ఆర్‌సీవో అరుణకుమారి ప్రశంసించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు.

తుఫాన్ బాధితులను ఆదుకోవాలి

○తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి

○ మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య డిమాండ్



సత్తుపల్లి, (జనంసాక్షి) :
మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య డిమాండ్ చేశారు. గురువారం తల్లాడ మండలం గొల్లగూడెంలో నీటమునిగిన వరి పొలాల ను, తడిసిన ధాన్యాన్ని స్థానిక నాయకులు, రైతులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతికొచ్చిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రారంభంలో క్వింటా ధాన్యానికి రూ.4 వేల వరకు ధర పలకగా, ప్రస్తుతం తేమ, రంగు మారిన కారణాలు చూపుతూ దళారులు రూ.3 వేలకే కొనుగోలు చేస్తామని చెప్పి దోపిడీకి పాల్పడు తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిబంధనలను సడలించి, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయాలి

వ్యవసాయ శాఖ అధికారులతో గ్రామాల్లో సమగ్ర సర్వే చేయించి, పంట నష్టాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని వెంకటవీరయ్య డిమాండ్ చేశారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే వర్షాలకు తడిసిన పత్తిని కొనుగోలు చేసేందుకు సీసీఐ కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. వరి, పత్తి నష్టపోయిన రైతులకు ఎకరాకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని, అన్నదాతలు అప్పులపాలు కాకుండా ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.



లడక్ బజార్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

మధిర, నవంబర్ 5 (జనంసాక్షి):
వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మధిర పట్టణంలోని లడక్ బజార్‌లో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పల్లె దవాఖాన వైద్యురాలు వి. హేమలత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాల కారణంగా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. అదేవిధంగా పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, వాటికి దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎం లు వై. లక్ష్మి,జి. సావిత్రి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్



కామేపల్లి, నవంబర్ 5(జనంసాక్షి):
రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని కామేపల్లి మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న దుకాణాలు బాణసంచా (ఫైర్ క్రాకర్స్) దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతులు, లైసెన్సులు పొందాలని కామేపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్సై) పి. శ్రీకాంత్ స్పష్టం చేశారు.?అనుమతులు కలిగిన వ్యాపారులు మాత్రమే ప్రభుత్వం నిర్దేశించిన నిర్దిష్ట ప్రదేశాలలో, అగ్నిమాపక శాఖ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ షెపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, పండుగను ఆసరాగా చేసుకుని బాణసంచాను నిర్దిష్ట ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయాలు జరిపినా,లేదా అధిక ధరలకు అమ్మితే తమ దృష్టికి వచ్చిన దుకాణాలపై చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటామని స్పష్టం చేశారు. వ్యాపారులందరూ ఈ విషయాలను గమనించి, పోలీసు. అగ్నిమాపక శాఖా అధికారుల నియమ నిబంధనలకు కట్టుబడి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు

అశ్వాపురం నవంబర్ 5 (జనంసాక్షి):
అశ్వాపురం: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అశ్వాపురం మండలం చవిటిగూడెం గ్రామానికి చెందిన భూక్యా రమేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాదె కేశవరెడ్డి, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రవళిక?..

తూరుపు వాకిటనే ..అకస్మాత్తుగా అస్తమించితీచిన ఉదయ కళిక.?
రెండు పదుల్లో నే?. నిండు నూరేళ్ల మృత్యువాకిట??
మనదనుకున్న మన శకటమే మృత్యు శకలం..?
కలలన్నీ రథచక్రాల క్రింద కకావికలం..?
మధ్య తరగతి బతుకులు మనవి..?
చిల్లర లేకపోయినా చిరిగే చిత్తుకాగితాలు మనవి..?
గాయాలు మనవి- సంగ్రామాలు మనవి???
చెవులుండీ వినలేని బధిరులు
కనులుండీ కనలేని అంధులు
అధికారాహంకారులకు ఇదే మనవి..?
జీతం కోసం ఇల్లు దాటితే?
నిండు జీవితమే బలి.?
రక్షణ కల్పించలేని కంచే బతుకు చిద్రం చేసిన ఉలి..?
ఇది ఏ అనాగరిక వ్యవస్థ..? ఇది ఏ మానసిక దురవస్థ..?
దీపం ఆరిపోయినా.. ఇల్లు చీకటి కాకూడదని
ఆడ సూరీడై వెలిగితివి..? కోపం రాకపోయినా..
అకారణ ద్వేషవిద్వేషవిషాగ్నికి శలభమై రాలితివి.?
ప్రవళిక?- జీవితంలో ఉన్నతంగా ఎదిగే పైకి ఎగబాకాలనుకున్న తీగవి.?
ఊహించలేదు అదే మెద చుట్టూ బిగుసుకున్న తీగని..?
అహంకారాల మధ్య సరైన నిర్ణయం తీసుకోలేని అధికారగణానిదా..?
దోర్ క్లోజర్ల రక్షణ లేని మహాలక్ష్మి ..
తప్పు ప్రయాణానిదా.? ప్రచారానిదా.?
ఉద్యోగానిదా..? ఉద్వేగానిదా??
నువ్వు మా సంస్థ మహాలక్ష్మి వి కావా.?
నువ్వు ఓ ఇంటి కంటివెలుగు వి కావా?
కలకంఠి కన్నీరొలికితేనే సిరులుండవన్నారు.?
ఇక్కడ ప్రాణాలే పోతుంటే?
లక్ష్మే లేని సిరి? కరువు కి నెలవపదా.?
ఇది ఏం వ్యవస్థ.? - సంస్థ కు దురవస్థ..?



నాకు తెలిసిన నాగరాజు కూతురు ప్రవళిక కి అక్షరాశ్రు నివాళి.
డా. గిరిసింహారావ్ ఏవి (ఋషి) ఖమ్మం.

న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వెట్టర్ల పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 5 (జనంసాక్షి)
న్యూ రక్ష సంస్థ ఆధ్వర్యంలో గురువారం పేదలకు భారీ స్థాయిలో పంపిణి చేయటం జరిగింది ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చలి వచ్చిందంటే ధనవంతుడికి ఫ్యాషన్, పేదవాడికి మాత్రం ప్రాణ సంకటం అని ఆయన అన్నారు.రోడ్డు మీద పడుకునే వాడికి, పూరి గుడిసెలో ఉండే వాడికి, తెల్లవారుజామున పనికి వెళ్ళే కూలీకి చలి అంటే వణుకు కాదు, బతుకుదెరువు పోరాటం అని అయన పేర్కొన్నారు.అందుకే ఈ వింటర్ సీజన్ లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, 50 వేలు విలువ కలిగిన చలి కోట్లు / స్వెటర్లు పేదలకు ఖమ్మం టౌన్ లో పంపిణీ చేశారు.దేశంలో కోట్ల మంది పేదరికంలో ఉన్నారు అని అయన తెలిపారు. 100 కోట్ల మందికి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం అంటేనే దేశం ఎంత వెనుకబడి ఉందో అర్థమవుతుంది ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేషన్ కార్డు లు పెరగడం అభివృద్ధి కాదు. రేషన్ కార్డు తగ్గడం అభివృద్ధి. పేదవాడు రేషన్ కోసం క్యూలో నిలబడకుండా, తన కష్టంతో తినగలిగే రోజు రావాలి.ఆ విధంగా ప్రభుత్వం లు కృషి చేయాలి అని అయన పిలుపునిచ్చారు.పేదలకు అండదండగా ప్రభుత్వం, ధనవంతులు, స్వచ్ఛంద సంస్థ లు ఉండాలి"అని అయన కోరారు.చలికి వణుకుతున్న పేదవాడిని చూసి కళ్ళు మూసుకుంటే అది మానవత్వం కాదు అని ఆయన అన్నారు..
పేదలకు అండదండగా ప్రభుత్వం ఉండాలి. ధనవంతులు ఉండాలి.
ఉన్న వాళ్ళు పేదవాడికి చేయూత ఇవ్వాలి అయన అన్నారు.. ఒక స్వెటర్ ఇస్తే పేదరికం పోదు. కానీ ఒక చలి నుంచి మనిషి ని కాపాడుతుంది. ఒక తల్లి చలికి వణకకుండా ఉంటుంది. ఒక పిల్లాడు బడికి వెళ్తాడు."అని అయన ఆశభావం వ్యక్తం చేశారు.ప్రజలు కోరుకుంటున్నది ఇదే"అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కోరుకుంటున్నది పెద్ద పెద్ద సాధ్యం కానీ హామీలు కాదు అన్నారు. తినడానికి తిండి. ఉండడానికిఇల్లు.కట్టుకోవడానికి బట్ట.విద్య, వైద్యం, ఉపాధి.సామాజిక న్యాయం, భూమి పంపిణీ.ఇవి సమాజం అభివృద్ధి కీ బాటలు వేస్తాయిన్నారు.ఇవి ఇస్తే చాలు. పేదవాడు అడుక్కోవడానికి పుట్టలేదు. అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు."అని ఆయన పేర్కొన్నారు.



క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

తిరుమలగిరిలో నల్లగొండ జిల్లా అండర్-14, అండర్-17 వాలీబాల్ జట్ల ఎంపికలు

తిరుమలగిరి (సాగర్) నవంబర్ 05 (జనంసాక్షి):
విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నల్లగొండ జిల్లా అండర్-14, అండర్-17 బాలబాలికల వాలీబాల్ జట్ల ఎంపికలను తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. వాలీబాల్ ఆటలో విద్యార్థుల నైపుణ్యం, ఆటతీరు, శారీరక దృఢత్వం, జట్టు సమన్వయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తిరుమలగిరి ఉన్నత పాఠశాల పిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలగిరి గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు, మండల విద్యాధికారి శ్రీనివాస్ , తిరుమలగిరి ఎస్ఐ వీరశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ అనుముల యుగంధర్ రెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక



దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని అలవర్చుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల్లో మంచి క్రీడా ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి జిల్లా స్థాయి ఎంపికలు వారికి తమ ప్రతిభను నిరూపించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు.విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం సాధన చేయాలని, క్రీడల్లో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి తగిన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నిరాహార దీక్ష

పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్

దేవరకొండ, నవంబర్ 05 (జనంసాక్షి):
ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. డబ్బికార్ పెంటోజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షకు హైదరాబాద్ నుండి సుమారు 350 మంది రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగి ఎస్.కె. శంషోద్దీన్ ఆధ్వర్యంలో అత్యధిక సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు హాజరై సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2017 పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2017, 2021లో పెరిగిన వేతనాలకు సంబంధించిన వివరాలను రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయానికి పంపించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి పెండింగ్ బకాయిలను ఏకకాలంలో విడుదల చేయాలని కోరారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేంతవరకు నిరాహార దీక్ష విరమించేది లేదని పెంటోజీపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యా నాయక్, బీసీ సంఘం అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వర్ జి, సుభాష్, ఖాదర్ పాషా, చరగొండ శంకర్, అధిక రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధునిక వైద్యంతో సంతాన సమస్యలకు పరిష్కారం

ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి:డాక్టర్ విజిత రెడ్డి

సూర్యాపేట(జనంసాక్షి):
సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులు ఆందోళన చెందకుండా ఆధునిక వైద్య విధానాల ద్వారా తగిన చికిత్స పొందాలని కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ విజిత రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీహన్ హాస్పిటల్ లో



సంతానం లేని దంపతుల కోసం ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతానలేమి సమస్యకు మహిళలే కారణమనే అపోహ సరైంది కాదని అన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సంతానలేమికి మహిళల్లోనే కాకుండా పురుషుల్లోనూ వివిధ కారణాలు ఉండవచ్చని తెలిపారు. సంతాన సమస్యలపై ఎలాంటి సంకోచం, అపోహలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శైలజ, సురేష్, స్వప్న, శ్రావ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి కేంద్రాలలోని మద్దతు ధర. పిడి శేఖర్ రెడ్డి

పైవేట్ మిల్లర్లకు అమ్ముకొని నష్టపోవద్దు

కనగల్లు, నవంబర్ 5(జనం సాక్షి)
ప్రభుత్వం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం (ఐకెపి) కేంద్రాలలో రైతులకు మద్దతు ధర లభిస్తుందని డిఆర్డిఏ పిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని తేల కంటి గూడెం, కుమ్మరిగూడెం, మదనాపురం, జి ఎడవెల్లి, రేగట్టే, శాబ్దుల్లాపురం, పగిడిమర్రి, దోరేపల్లి, లింగాలగూడెం, పర్వతగిరి గ్రామాలలో మహిళా సంఘాల సమక్షంలో, కనగల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో లచ్చగూడెం స్టేజి ఆవరణలో కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ 2461 రూపాయల మద్దతు ధరను ఇవ్వడం, ప్రభుత్వం సూచించిన ఆరు రకాల సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు ఐదు వందల రూపాయల బోనసును అందజేయడం జరుగుతుందని రైతులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వాకులు నడుచుకోవాలని కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరిగిన నిర్వాహకులే బాధ్యత వహించాలని రైతులను ఏమాత్రం బాధ్యులను చేయరాదని ఈ



సందర్భంగా గుర్తు చేశారు. రైతులు సమన్వయం పాటించి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గోలి జగల్ రెడ్డి, ఆర్టిఏ జిల్లా సభ్యులు కుసుకుంట్ల రాజారెడ్డి, ఏపిఎం డి మైసయ్య రావు, కనగల్లు పిఎసిఎస్ చైర్మన్ వంగాల సహదేవా రెడ్డి సర్పంచులు బైరు నాగమణి నాగయ్య, కొండ రవళి అంజయ్య, పరసనబోయిన వెంకటేశం, నాగవల్లి నాగమణి సైదులు, బక్క ఎల్లమ్మ, కదిరి సైదులు, ఎన్ ముత్తయ్య, సీఈవో రామచంద్రారెడ్డి,సీసీలు విజయ కుమారి, ఇ ద్దయ్య, ప్రభాకర్, నబిత, వివో ఏలు వెంకటమ్మ, యమునా, రజిత, సుజాత, కోటేశ్వరి, కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

హాలియా మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ

హాలియా, నవంబర్ 5 జనంసాక్షి :
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డుల్లో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లకు సంబంధించిన



ప్రొసీడింగ్స్‌ను మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ , గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పాలకవర్గం కృషి చేస్తోందని పేర్కొన్నారు.భవిష్యత్తులో హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చైర్మన్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది.ఈ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు పాల్గొన్నారు.అలాగే కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు, చిట్టిపోలు కరుణాసాగర్, మజహార్ మొయినుద్దీన్, పిల్లి ఆంజనేయులు; కో-ఆప్షన్ సభ్యులు రషీద్, సురభి నరేందర్, గోపిశెట్టి సైదులు మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.

గోగు రమేష్ - అక్షరల (గౌతమి) వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్

గుర్రంపోడు, నవంబర్ 05 (జనంసాక్షి):
గుర్రంపోడు మండలం పరిధిలోని పాల్వాయి గ్రామానికి చెందిన ప్రముఖులు గోగు రమేష్ ? అక్షరల (గౌతమి) వివాహ మహోత్సవం గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా, బంధుమిత్రుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. లోకకల్యాణంగా సాగిన ఈ పెళ్లి వేడుకకు రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు.ఈ వివాహ శుభకార్యానికి శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పీజీఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కల్యాణ వేదికపైకి చేరుకున్న వారు నూతన వధూవరులపై అక్షింతలు వేసి, మంగళప్రదమైన ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తుల కలయికే కాకుండా, రెండు కుటుంబాల అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. నూతన దంపతులు ఇరువురు ఒకరినొకరు అర్థం చేసుకుంటూ,



వారి కొత్త జీవితాన్ని సుఖసంతోషాలతో, సకల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ తమ హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, రఘుపతి రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, పీజీఆర్ అభిమానులు, గ్రామానికి చెందిన పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా నూతన వధూవరులను ప్రత్యేకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి శుభం కలగాలని దీవించారు.

క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

తిరుమలగిరిలో నల్లగొండ జిల్లా అండర్-14, అండర్-17 వాలీబాల్ జట్ల ఎంపికలు

తిరుమలగిరి (సాగర్) నవంబర్ 05 (జనంసాక్షి):
విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నల్లగొండ జిల్లా అండర్-14, అండర్-17 బాలబాలికల వాలీబాల్ జట్ల ఎంపికలను తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. వాలీబాల్ ఆటలో విద్యార్థుల నైపుణ్యం, ఆటతీరు, శారీరక దృఢత్వం, జట్టు సమన్వయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తిరుమలగిరి ఉన్నత పాఠశాల పిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలగిరి గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు, మండల విద్యాధికారి శ్రీనివాస్ , తిరుమలగిరి ఎస్ఐ వీరశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ అనుముల యుగంధర్ రెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక



దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని అలవర్చుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల్లో మంచి క్రీడా ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి జిల్లా స్థాయి ఎంపికలు వారికి తమ ప్రతిభను నిరూపించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు.విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం సాధన చేయాలని, క్రీడల్లో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి తగిన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నిరాహార దీక్ష

పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్

దేవరకొండ, నవంబర్ 05 (జనంసాక్షి):
ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. డబ్బికార్ పెంటోజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షకు హైదరాబాద్ నుండి సుమారు 350 మంది రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగి ఎస్.కె. శంషోద్దీన్ ఆధ్వర్యంలో అత్యధిక సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు హాజరై సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2017 పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2017, 2021లో పెరిగిన వేతనాలకు సంబంధించిన వివరాలను రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయానికి పంపించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి పెండింగ్ బకాయిలను ఏకకాలంలో విడుదల చేయాలని కోరారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేంతవరకు నిరాహార దీక్ష విరమించేది లేదని పెంటోజీపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యా నాయక్, బీసీ సంఘం అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వర్ జి, సుభాష్, ఖాదర్ పాషా, చరగొండ శంకర్, అధిక రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధునిక వైద్యంతో సంతాన సమస్యలకు పరిష్కారం

ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి:డాక్టర్ విజిత రెడ్డి

సూర్యాపేట(జనంసాక్షి):
సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులు ఆందోళన చెందకుండా ఆధునిక వైద్య విధానాల ద్వారా తగిన చికిత్స పొందాలని కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ విజిత రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీహన్ హాస్పిటల్ లో



సంతానం లేని దంపతుల కోసం ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతానలేమి సమస్యకు మహిళలే కారణమనే అపోహ సరైంది కాదని అన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సంతానలేమికి మహిళల్లోనే కాకుండా పురుషుల్లోనూ వివిధ కారణాలు ఉండవచ్చని తెలిపారు. సంతాన సమస్యలపై ఎలాంటి సంకోచం, అపోహలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శైలజ, సురేష్, స్వప్న, శ్రావ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి కేంద్రాలలోని మద్దతు ధర. పిడి శేఖర్ రెడ్డి

పైవేట్ మిల్లర్లకు అమ్ముకొని నష్టపోవద్దు

కనగల్లు, నవంబర్ 5(జనం సాక్షి)
ప్రభుత్వం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం (ఐకెపి) కేంద్రాలలో రైతులకు మద్దతు ధర లభిస్తుందని డిఆర్డిఏ పిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని తేల కంటి గూడెం, కుమ్మరిగూడెం, మదనాపురం, జి ఎడవెల్లి, రేగట్టే, శాబ్దుల్లాపురం, పగిడిమర్రి, దోరేపల్లి, లింగాలగూడెం, పర్వతగిరి గ్రామాలలో మహిళా సంఘాల సమక్షంలో, కనగల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో లచ్చగూడెం స్టేజి ఆవరణలో కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ 2461 రూపాయల మద్దతు ధరను ఇవ్వడం, ప్రభుత్వం సూచించిన ఆరు రకాల సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు ఐదు వందల రూపాయల బోనసును అందజేయడం జరుగుతుందని రైతులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వాకులు నడుచుకోవాలని కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరిగిన నిర్వాహకులే బాధ్యత వహించాలని రైతులను ఏమాత్రం బాధ్యులను చేయరాదని ఈ



సందర్భంగా గుర్తు చేశారు. రైతులు సమన్వయం పాటించి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గోలి జగల్ రెడ్డి, ఆర్టిఏ జిల్లా సభ్యులు కుసుకుంట్ల రాజారెడ్డి, ఏపిఎం డి మైసయ్య రావు, కనగల్లు పిఎసిఎస్ చైర్మన్ వంగాల సహదేవా రెడ్డి సర్పంచులు బైరు నాగమణి నాగయ్య, కొండ రవళి అంజయ్య, పరసనబోయిన వెంకటేశం, నాగవల్లి నాగమణి సైదులు, బక్క ఎల్లమ్మ, కదిరి సైదులు, ఎన్ ముత్తయ్య, సీఈవో రామచంద్రారెడ్డి,సీసీలు విజయ కుమారి, ఇ ద్దయ్య, ప్రభాకర్, నబిత, వివో ఏలు వెంకటమ్మ, యమునా, రజిత, సుజాత, కోటేశ్వరి, కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

హాలియా మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ

హాలియా, నవంబర్ 5 జనంసాక్షి :
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డుల్లో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లకు సంబంధించిన



ప్రొసీడింగ్స్‌ను మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ , గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పాలకవర్గం కృషి చేస్తోందని పేర్కొన్నారు.భవిష్యత్తులో హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చైర్మన్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది.ఈ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు పాల్గొన్నారు.అలాగే కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు, చిట్టిపోలు కరుణాసాగర్, మజహార్ మొయినుద్దీన్, పిల్లి ఆంజనేయులు; కో-ఆప్షన్ సభ్యులు రషీద్, సురభి నరేందర్, గోపిశెట్టి సైదులు మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.

గోగు రమేష్ - అక్షరల (గౌతమి) వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్

గుర్రంపోడు, నవంబర్ 05 (జనంసాక్షి):
గుర్రంపోడు మండలం పరిధిలోని పాల్వాయి గ్రామానికి చెందిన ప్రముఖులు గోగు రమేష్ ? అక్షరల (గౌతమి) వివాహ మహోత్సవం గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా, బంధుమిత్రుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. లోకకల్యాణంగా సాగిన ఈ పెళ్లి వేడుకకు రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు.ఈ వివాహ శుభకార్యానికి శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పీజీఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కల్యాణ వేదికపైకి చేరుకున్న వారు నూతన వధూవరులపై అక్షింతలు వేసి, మంగళప్రదమైన ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తుల కలయికే కాకుండా, రెండు కుటుంబాల అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. నూతన దంపతులు ఇరువురు ఒకరినొకరు అర్థం చేసుకుంటూ,



వారి కొత్త జీవితాన్ని సుఖసంతోషాలతో, సకల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ తమ హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, రఘుపతి రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, పీజీఆర్ అభిమానులు, గ్రామానికి చెందిన పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా నూతన వధూవరులను ప్రత్యేకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి శుభం కలగాలని దీవించారు.

వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నాం

◆ప్రాణనష్టం లేకుండా సహాయక చర్యలు

◆అధికారులకు మంత్రి పొంగులేటి అభినందనలు

◆ఎస్డీఆర్ఎఫ్ పటిష్టతతో సత్ఫలితాలు

సత్తుపల్లి, నవంబర్ 5 (జనంసాక్షి):

వరద విపత్తు సమయంలో సమన్వయంతో పనిచేసి ప్రాణనష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టిన అధికారులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. గురువారం సింగరేణి అతిథి గృహంలో బేతుపల్లి వరద సహాయక చర్యలు, నష్టాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బేతుపల్లి చెరువులో చిక్కుకున్న ఎనిమిది మంది మత్స్యకారులను, సహాయక సిబ్బందిని ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రాణాలకు తెగించి సురక్షితంగా కాపాడాయని తెలిపారు. 2024లో మున్నేరు వరదల అనుభవంతో ప్రభుత్వం విపత్తు నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేసిందన్నారు. పోలీసు, అగ్నిమాపక శాఖల నుంచి 1,900 మందిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడంతోపాటు, రూ.260-270 కోట్లతో ఆధునిక పరికరాలు సమకూర్చినట్లు వెల్లడించారు. ఫలితంగా విపత్తు సంభవించిన 30-50 నిమిషాల్లోనే సహాయక బృందాలు రంగంలోకి దిగగలుగుతున్నాయని పేర్కొన్నారు. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, సత్తుపల్లి ప్రాంతాల్లో వరదల వల్ల దెబ్బతిన్న పంటలు, రహదారులు, చెరువులు, విద్యుత్, సాగునీటి వసతుల నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిజంగా నష్టపోయిన రైతులను గుర్తించాలన్నారు. రెండు మూడు రోజుల్లో పూర్తి నష్ట అంచనాలను ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందిలో ఇళ్లు లేనివారికి అర్హత మేరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. బేతుపల్లి చెరువులో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించిన తీరును ఖమ్మం కలెక్టర్ దివాకర టీఎస్ వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ పలుచోట్ల వరదల్లో చిక్కుకున్న మహిళ, యువకుడు, గిరిజనులను సురక్షితంగా రక్షించినట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. ముందస్తు అప్రమత్తత, శాఖల సమన్వయంతో ప్రాణనష్టం నివారించగలిగామని ఎస్పీ రోహిత్ వివరించారు. ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ సహాయక బృందాలను అభినందిస్తూ, పంట నష్టానికి పరిహారం అందించాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.









ఆకలితో ఉన్నవారికి ఆరుగురు యువకుల ఆపన్నహస్తం!

మానవత్వమే లక్ష్యంగా సేవా ప్రయాణం

ఫుడ్ మాన్స్ దేవరకొండ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం 180 మందికి పైగా ఉచిత భోజనం

దేవరకొండ (జనంసాక్షి):



ఆకలి బాధ ఎలా ఉంటుందో ఆకలితో ఉన్నవారికే తెలుసు. కడుపు నిండా ఒక్క పూట భోజనం దొరికితే చాలు అనే నిరుపేదల ఆశను గుర్తించిన దేవరకొండకు చెందిన ఆరుగురు యువకులు మానవత్వంతో ముందడుగు వేశారు. ఆకలితో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పంతో ప్రారంభించిన చిన్న ప్రయత్నం నేడు ఎంతోమందికి అన్నం పెట్టే సేవా కార్యక్రమంగా ఎదిగింది.ముజామిల్, మున్నవర్, జబీ, మంజూర్, ఖాలిద్, నవీద్ అనే ఆరుగురు యువకులు కలిసి ఫుడ్ మాన్స్ దేవరకొండ పేరుతో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కేవలం 35 మందికి భోజనం అందిస్తూ ప్రారంభమైన ఈ కార్యక్రమం, నేడు ప్రతి శుక్రవారం 180 మందికి పైగా ఆకలితో ఉన్నవారి కడుపు నింపే స్థాయికి చేరుకుంది.ఈ అన్నదాన కార్యక్రమంలో కులమతాలు, పేద ధనిక అనే తేడాలకు తావులేదు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సమానంగా భోజనం అందించడమే వీరి ప్రధాన ఆశయం. ఆరుగురు యువకులతో మొదలైన ఈ సేవా ప్రయాణానికి నేడు మరెంతోమంది తమ వంతు సహకారం అందిస్తూ భాగస్వాములవుతున్నారు. ఒకవైపు సొంత పనులతో బిజీగా ఉంటూనే, మరోవైపు సమాజంలో ఆకలితో ఉన్నవారి గురించి ఆలోచిస్తూ ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయం. అయితే ఈ సేవను వారానికి ఒక్కరోజుకే పరిమితం చేయకుండా భవిష్యత్తులో ప్రతిరోజూ అన్నదానం నిర్వహించే స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ఫుడ్ మాన్స్ యువకులు ముందుకు సాగుతున్నారు.సేవకు తోడైతే మరెందరికో ఆకలి తీరుతుంది! ఈ మానవీయ కార్యక్రమానికి దాతలు, సేవాభావం కలిగినవారు తమ వంతు సహకారం అందించాలని నిర్వాహకులు కోరుతున్నారు. చిన్న సహాయం కూడా ఒకరి ఆకలి తీర్చేందుకు ఉపయోగపడుతుందని వారు పేర్కొంటున్నారు.ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునేవారు. **9490451585,7702764817** నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు సాహితి హెచ్చరిక

❍కళ్యాణలక్ష్మి గెజిటెడ్ సంతకాలపై సర్పంచుల ధ్వజం

❍విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ నోటీసులు తప్పవు

❍మాడుగులపల్లి మండల స్థాయి సమావేశంలో హాట్ హాట్ చర్చలు

మాడుగులపల్లి, నవంబర్ 5(జనంసాక్షి):

మాడుగులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేక అధికారిణి శ్రీమతి పి. సాహితి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమావేశం అధికారుల నిర్లక్ష్యం, సర్పంచుల నిరసనలతో తీవ్ర ఉద్రిక్తంగా మారింది. మండలంలో ఆయా శాఖల అభివృద్ధి కార్య క్రమాలు, ప్రజా సమస్యలపై సమీక్షించేం దుకు ఏర్పాటు చేసిన ఈ కీలక సమావేశా నికి ప్రజా సమస్యలను పక్కనపెట్టి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడం పట్ల ప్రత్యేక అధికారిణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

డిపార్ట్‌మెంట్ల గైర్హాజరుపై కలెక్టర్‌కు వినతి!

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరగాల్సిన ఈ సమావేశానికి అత్యంత కీలకమైన హెల్త్ డిపార్ట్‌మెంట్, ఉద్యానవన శాఖ, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ అధికారు ఇలా గైర్హాజరు కావడంపై ప్రత్యేక అధికారిణి పి. సాహితి నిప్పులు చెరిగారు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన సదరు శాఖల అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ఆమె వేదికపై నుంచే ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా సమావేశాలకు ఎగనామం పెట్టే అధికారులకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సర్పంచులు కూడా వేదికగా డిమాండ్ చేశారు.

కళ్యాణలక్ష్మి సంతకాలపై సర్పంచుల రచ్చ!

ఇక సమావేశంలో కళ్యాణలక్ష్మి పథకం దరఖాస్తులపై గెజిటెడ్ అధికారుల సంతకాల నిబంధనపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గెజిటెడ్ సైన్ ప్రాసెస్ వల్ల మండలంలో పేద ప్రజలు అల్లాడిపోతున్నారని, కార్యాలయాల చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ గెజిటెడ్ సంతకాల నిబంధనను పూర్తిగా తొలగించాలని, లేదంటే మండలంలో ఉన్న అధికారులే సంతకాలు





పెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను నిలదీశారు. దీనిపై దాదాపు గంటకు పైగా తీవ్ర స్థాయిలో ఘాటు చర్చ సాగింది
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ జి. వంశీధర్, తహసీల్దార్ శ్రీమతి ఎస్. సరోజ పావని, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు ప్రజా సమస్యల పట్ల అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామని సభ ముఖంగా అధికారులు హెచ్చరించారు.

45వ డివిజన్ లో శునకాలు పట్టివేత- ఆపరేషన్ కేంద్రాలకు తరలింపు

కొత్తగూడెం క్రైమ్,నవంబర్5 ,(జనంసాక్షి)

కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45 వ డివిజన్ లో గురువారం సుమారు 40 శునకాలను కార్పొరేషన్ వర్కర్స్ పట్టి బోనులొ ఎక్కించి ఆపరేషన్ కెంద్రానికి తరలించారు.పాల్వంచ 45 వ డివిజన్ కార్పొరేటర్ నరేష్ పర్యవేక్షణలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్ సూచన మేరకు సిబ్బంది శునకాలు బంధించి వాహనం లొ తరలించారు. గతంలొ ఇదే డివిజన్ లో ఏడుగురిని కుక్కలు కరవడం వల్ల ఆసుపత్రి పాలయ్యారు.డివిజన్ ప్రజలు కోరిక మేరకు కార్పొరేటర్ నరేష్ ఈ చర్యకు పాల్పడి యుద్ద ప్రాతిపదికన శునకాలను బంధించి ఆపరేషన్ కెంద్రానికి తరలించారు. ప్రజాలక్ష్యం ప్రతినిధితో కార్పొరేటర్ నరేష్ మాట్లాడుతూ బంధించిన శునకాలకు సంతానోత్పత్తి జరగకుండా ఆడ,మగ శునకాలకు ఆపరేషన్ చేయించి కొన్ని రోజులు ఆహారం అందించి మరలా సుదూర ప్రాంతంలో విడిచిపెడతామని తెలిపారు. డివిజన్ లో శునకాల భారీ నుండి ప్రజలను కాపాడేందుకు ముందస్తుగా ఇలాంటి చర్యలకు పాల్పడిన నరేష్ అభినందిస్తున్నారు. పాల్వంచ లోని మిగతా డివిజన్ లో శునకాల భారీ నుండి ప్రజలను రక్షించు కొనుటకు కార్పొరేటర్లు ఇలాంటి చర్యలకు పూనుకోవాలని స్థానిక ప్రజానికం కోరుతుంది.

